కార్మిక పింఛనులో తగ్గింపు తగదు

ప్రజాశక్తి-కాకినాడ

ఎంప్లాయిస్ ప్రావిడెంట్ ఫండ్ ఆర్గనైజేషన్ కార్మిక పెన్షన్‌లో కోతలు కల్పించడం తగదని పౌర సంక్షేమ సంఘం కన్వీనర్ దూసర్లపూడి రమణ రాజు ఒక ప్రకటనలో పేర్కొన్నారు. కార్మిక సర్వీసును రెండు పార్టీలుగా చేసి ఖరారు చేయడం వల్ల 30 శాతం నష్టం కలుగుతుందన్నారు. ఆఖరు ఏడాది సగటు వేతనం మొత్తం సర్వీసు లెక్కించే విధానాన్ని పక్కన పెట్టి గరిష్ఠ వేతన పరిమితి పెంపు తరువాత చివరి అయిదేళ్ల సగటు వేతనాన్ని లెక్కించి పెన్షన్ స్కీమ్ సవరణ చేసిన తీరు ప్రపంచ బ్యాంకు విధానాల తీరుగా అత్యంత దౌర్భాగ్యంగా ఉందన్నారు. రిటైర్డ్ కార్మికుడు తన శేష జీవితాన్ని రెండు పూటలా తిండి తినే సౌభాగ్యం లేకుండా ప్రభుత్వం విధించిన ఫింఛను కోత వల్ల అనారోగ్యాలకు దారి తీయించే దుస్థితి కల్పిస్తోందన్నారు.

బాలికోన్నత పాఠశాలలో సమస్యల కొలువు

ప్రజాశక్తి-సామర్లకోట

సామర్లకోట జిల్లా పరిషత్ బాలికోన్నత పాఠశాలలో సమస్యలతో విద్యార్థులు సతమతం అవుతున్నారు. దీంతో విద్యార్థుల చదువు భారంగా మారింది. 560 మంది విద్యార్థులున్న ఈ పాఠశాలలో విద్యార్థులు తాగేందుకు నీరు లేక, భోజనం చేసే వసతి లేక నిత్యం ఇబ్బంది పడుతున్నారు. విశాలమైన ప్రాంగణం ఉన్నప్పటికీ విద్యార్థులు భోజనం చేసేందుకు కనీస వసతి లేకపోవడంతో విద్యార్థులు కటిక నేలపై కూర్చుని భోజనాలు చేయాల్సి వస్తోంది. ప్రభుత్వ విద్య కోసం అధికారులు, ప్రజాప్రతినిధులు ఎంతో గొప్పగా ప్రచారాలు చేస్తున్నా క్షేత్రస్థాయిలోకి వచ్చేసరికి ఈ తరహా ఇబ్బందులు తప్పడం లేదని పలువురు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఆరో తరగతి నుంచి 10 ప్లస్ వరకు ఈ పాఠశాలలో విద్యార్థులు విద్యాభ్యాసం కొనసాగిస్తున్నారు. పాఠశాల తరగతి గదులకు కొత్త భవనాలు నిర్మిస్తున్నా విద్యార్థుల భోజన సదుపాయానికి ఒక డైనింగ్ హాలు లేకపోవడంతో ఎండైనా, వానైనా ఆరు బయటే విద్యార్థులు నిలబడి, నేలపై కూర్చుని భోజనాలు చేయాల్సి వస్తోంది. పాఠశాలలోని ఆర్‌ఒ ప్లాంట్ చాలా కాలం క్రితమే పూర్తిగా పాడయ్యింది. విద్యార్థులు తాగేందుకు రక్షిత మంచినీరు లేకపోవడంతో ఇబ్బందులు పడుతున్నారు. ప్రస్తుతం వేసవికాలం ప్రవేశిస్తున్న నేపథ్యంలో విద్యార్థులకు తాగునీరు అవసరం మరింత ఉంది. తరచూ పాఠశాలను విద్యాశాఖ అధికారులు సందర్శిస్తున్నా పాఠశాలలో తాగునీరు, డైనింగ్ హాలు విషయాలపై దృష్టి పెట్టకపోవడం పట్ల విమర్శలు వినిపిస్తున్నాయి. కేవలం బాలికల పాఠశాల అయిన ఈ పాఠశాలలో బాలిక విద్యకు అధిక ప్రాధాన్యత ఇస్తూ అన్ని సదుపాయాలు కల్పించాల్సి ఉండగా విద్యాశాఖ అధికారులు ఈ పాఠశాలను నిర్లక్ష్యం చేస్తున్నారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. బాలికల విద్యను ప్రోత్సహించేందుకు, పాఠశాలలో సదుపాయాల కల్పనకు దాతలు ముందుకు రావాలని విద్యార్థుల తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు కోరుతున్నారు. విద్యా కమిటీ చైర్మన్, సభ్యులు ఈ విషయంలో దాతల సహకారాన్ని కోరుతున్నారు. కనీస అవసరాలైన తాగునీరు, డైనింగ్ హాలు ఏర్పాటుకు సహృదయంతో దాతలు ముందుకు వచ్చి పాఠశాల అభివృద్ధికి కృషి చేయాలని వారు కోరుతున్నారు. విద్యాశాఖ అధికారులు సైతం ఈ విషయంలో చొరవ తీసుకుని విద్యార్థుల ఇబ్బందులను ఉన్నతాధికారుల దష్టికి తీసుకువెళ్లి సమస్యలు పరిష్కరించి పాఠశాలలో మంచి వాతావరణం కల్పించాలని వారు కోరుతున్నారు.

పాఠశాలలో చెట్టు కింద నేలపై కూర్చుని భోజనం చేస్తున్న విద్యార్థులు

నిరుపయోగంగా పడి ఉన్న ఆర్‌ఒ ప్లాంట్

డైనింగ్ హాల్ ఏర్పాటుకు చర్యలు

పాఠశాలలో డైనింగ్ హాల్ నిర్మించేందుకు దాతలు, పారిశ్రామికవేత్తల సాయంతో చర్యలు చేపడతామని ఎంఇఒ-1, వై.శివరామకృష్ణయ్య, హైస్కూల్ ప్రధాన ఉపాధ్యాయిని యు.మీనా మాధురి తెలిపారు. ప్రభుత్వ పాఠశాలలో డైనింగ్ హాల్ ప్రతిపాదన ఉండదని, దాతల సహకారంతో రూ.పది లక్షల వ్యయంతో ఏర్పాటు చేయవలసి ఉంటుందని తెలిపారు. 2020 ఫేజ్-1లో అప్పటి ప్రభుత్వం వాటర్ ప్లాంట్ ఏర్పాటు చేసిందని, గ్యారెంటీ కాలం ముగియడంతో కంపెనీ ప్రతినిధులు సర్వీసింగ్ మానేశారని, ప్రైవేట్ వ్యక్తులతో రిపేర్లు చేయిస్తున్నందున వెంట వెంటనే మరమ్మతులు వచ్చి ఇబ్బందులు ఏర్పడుతున్నట్టు తెలిపారు.

జెఎన్‌టియుకె అభివృద్ధికి కృషి చేయాలి

ప్రజాశక్తి-కాకినాడ

జెఎన్‌టియుకె అభివృద్ధికి పూర్వ విద్యార్థులు కృషి చేయాలని ఇన్‌ఛార్జి విసి కెవిఎస్.మురళీకృష్ణ సూచించారు. గురువారం జెఎన్‌టియుకె ప్రాంగణంలో 1970-1975 బ్యాచ్ ఇసిఇ విభాగం పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం ఘనంగా నిర్వహించారు. అలూమ్ని ఆడిటోరియంలో నిర్వహించిన ఈ కార్యక్రమానికి ఇన్‌ఛార్జి విసి ప్రొఫెసర్ కెవిఎస్.మురళీకృష్ణ ముఖ్యఅతిథిగా హాజరు కాగా, గౌరవ అతిథులుగా ఇన్‌ఛార్జి రిజిస్ట్రార్ ప్రొఫెసర్ వి.రవీంద్రనాథ్, ఐక్యుఎసి ఇన్‌ఛార్జి డైరెక్టర్ ప్రొఫెసర్ ఎంహెచ్‌ఎం.కృష్ణప్రసాద్, లీగల్ అఫైర్స్ ఇన్‌ఛార్జి డైరెక్టర్ ప్రొఫెసర్ ఎన్.బాలాజీ, ఇసిఇ విభాగాధిపతి డాక్టర్ బి. లీలాకుమారి పాల్గొన్నారు. పూర్వ విద్యార్థులు ఎకె.దీక్షిత్ కార్యక్రమానికి అధ్యక్షత వహించగా కె.రాజేశ్వరరావు అతిథులకు స్వాగతం పలికారు. ఈ సందర్భంగా మురళీకృష్ణ మాట్లాడుతూ పూర్వ విద్యార్థులు తాము చదువుకున్న కళాశాల అబివృద్ధికి ఇతోధికంగా సహకరించి మరింత అభివద్ధి బాటలో పయనింపజేసేలా కృషి చేయాలన్నారు. ఏ దేశంలో ఉన్నా తాము చదువుకున్న విద్యాసంస్థను గుర్తించుకుని విద్యార్థులకు తరగతులు, వర్క్‌షాప్, లెక్చర్లు ఇవ్వాలని సూచించారు. జెఎన్‌టియుకెలో చదువుకున్న ఎందరో విద్యార్థులు ఉన్నత స్థానాలలో ఉన్నారని, వారిని స్ఫూర్తిగా తీసుకుని ప్రస్తుత విద్యార్థులు కళాశాలకు మంచి పేరు తీసుకువచ్చేలా పూర్వ విద్యార్థులు కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా మాజీ ప్రిన్సిపల్, ఇసిఇ విభాగం రిటైర్డ్ ప్రొఫెసర్ డాక్టర్ కైలాశరావును అతిథులు, పూర్వ విద్యార్థులు ఘనంగా సత్కరించారు.

సమావేశంలో మాట్లాడుతున్న ఇన్‌ఛార్జి విసి మురళీకృష్ణ

జిజిహెచ్‌లో ఎంపీ ఉదయ్ శ్రీనివాస్ పరిశీలన

ప్రజాశక్తి-కాకినాడ

కాకినాడ ప్రభుత్వ సామాన్య ఆసుపత్రి (జిజిహెచ్)ను గురువారం కాకినాడ ఎంపీ తంగెళ్ల ఉదయ్ శ్రీనివాస్ పరిశీలించారు. ఆసుపత్రి సూపరింటెడెంట్ డాక్టర్ లావణ్య కుమారి, వైద్యులు, సిబ్బందితో కలిసి ఆసుపత్రిలో ఎమర్జెన్సీ, క్యాజువాలిటీ, ట్రామా, సర్జికల్, మెటర్నిటీ, ఎంఆర్ఐ, సిటి స్కాన్, టిబి.వార్డ్, ఒపి, నర్సింగ్ స్కూల్ విభాగాలను పరిశీలించారు. ఆస్పత్రి ఆవరణలో రూ.42 కోట్లతో నిర్మిస్తున్న మదర్ చైల్డ్ హెల్త్ బ్లాక్‌ను పరిశీలించారు. అనంతరం ఆసుపత్రిలో పలు వార్డుల్లో చికిత్స పొందుతున్న రోగులతో మాట్లాడి వారికి అందుతున్న వైద్య సేవలపై ఆరా తీశారు. ఈ సందర్భంగా ఎంపీ ఉదయ్ శ్రీనివాస్ మాట్లాడుతూ ఉమ్మడి ఉభయ గోదావరి జిల్లాల్లోనే అత్యుత్తమ వైద్య సేవలు అందిస్తున్న కాకినాడ జిజిహెచ్‌ను మరింత అభివృద్ధి పరిచి పేదలకు అత్యుత్తమ వైద్య సేవలు అందించేందుకు ప్రణాళికలు రూపొంది స్తున్నామన్నారు. డిప్యూటీ సూపరింటెండెంట్ డాక్టర్ పి.శ్రీనివాసన్, ఆర్‌ఎంఒ డాక్టర్ ఎన్.రాజకుమారి, డిప్యూటీ కలెక్టర్ ఎన్.శ్రీధర్, వైద్యులు, సిబ్బంది పాల్గొన్నారు.

పేషెంట్లను వివరాలు అడిగి తెలుసుకుంటున్న ఎంపీ ఉదయ శ్రీనివాస్

ఎంఎల్‌ఎ నానాజీకి వాకర్స్ కృతజ్ఞతలు

ప్రజాశక్తి-కాకినాడ రూరల్

బోట్ క్లబ్ పార్కులో వాకర్స్ సంఘం కార్యాలయాన్ని కరోనా సమయంలో మున్సిపల్ అధికారులు మూసివేయగా దానిని తిరిగి వాకర్స్ సంఘానికి అప్పగించడానికి కృషి చేసిన ఎంఎల్‌ఎ నానాజీకి వాకర్స్ సంఘం కతజ్ఞతలు తెలిపింది. స్థానిక గోడారిగుంట ఎంఎల్‌ఎ కార్యాలయంలో సంఘం అధ్యక్షులు అడబాల రత్న ప్రసాద్ ఆధ్వర్యంలో కార్యాలయాన్ని వాకర్స్ సంఘానికి అప్పగించాలని కోరుతూ ఎంఎల్‌ఎ నానాజీకి వినతిపత్రం అందజేశారు. దీనిపై ఆయన వెంటనే స్పందించి అధికారులతో మాట్లాడి కార్యాలయాన్ని వాకర్స్ సంఘానికి అప్పగించారు. సంఘం అధ్యక్షుడు అడబాల రత్నప్రసాద్ మాట్లాడుతూ 2011లో బోట్ క్లబ్ పార్కులో వాకర్స సంఘాన్ని ఏర్పరిచి అప్పటినుండి ప్రజాప్రతినిధుల సహకారంతో పార్కును ఎంతో అభివద్ధి చేసామన్నారు. గ్రంథాలయంతో పాటు ఆరోగ్య అవగాహన సదస్సులు, మధుమేహ రోగులకు ఉచితంగా రక్త పరీక్షలు, బిపి పరీక్షలు నిర్వహించేవారమని అన్నారు. కరోనా సమయంలో నగరపాలక సంస్థ అధికారులు దాన్ని మూసివేసి తమ సంఘానికి తిరిగి అప్పగించలేదన్నారు. ఈ విషయాన్ని స్థానిక ఎంఎల్‌ఎ పంతం నానాజీ దృష్టికి తీసుకువెళ్లగా వారు వెంటనే స్పందించి అధికారులతో మాట్లాడి కార్యాలయాన్ని అప్పగించినందుకు అడబాల పేర్కొన్నారు. క్లబ్ కార్యదర్శి దాసరి శ్రీధర్, బుద్ధరాజు సత్యనారాయణ రాజు, రాజా, చింతపల్లి సుబ్బారావు, ప్రసాద్ నాయుడు పాల్గొన్నారు.

ఎంఎల్‌ఎకు కృతజ్ఞతలు తెలుపుతున్న ఎంఎల్‌ఎ పంతం నానాజీ

రెడ్ బుక్ రాజ్యాంగాన్ని సహించేది లేదు

ప్రజాశక్తి-తుని

తునిలో రెడ్ బుక్ రాజ్యాంగం నడుస్తోందని, యనమల రామకృష్ణుడు దీన్ని సరి చేయకపోతే తీవ్ర పరిణామాలు ఎదుర్కోవాల్సి వస్తుందని మాజీ మంత్రి దాడిశెట్టి రాజా హెచ్చరించారు. టిడిపి నాయకుల దాడిలో గాయపడిన తొండంగి మండలం తమ్మయ్యపేటకు చెందిన వైసిపి నాయకుడు మల్ల రాంబాబును తుని ఏరియా ఆసుపత్రిలో దాడిశెట్టి రాజా గురువారం పరామర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రెడ్ బుక్ రాజ్యాంగాన్ని అమలు చేయడం ద్వారా ఈ రాష్ట్ర ప్రజలకు ఏ రకమైన సందేశాన్ని ఇస్తున్నారని ప్రశ్నించారు. మళ్లీ ఇలాంటి చర్యలు పునరావతమైతే సహించేది లేదన్నారు. ఆయన వెంట పోతుల లక్ష్మణ్, మున్సిపాలిటీ వైస్ చైర్మన్ పామర్తి మహేష్ పాల్గొన్నారు.

చికిత్స పొందుతున్న వ్యక్తికి ఆర్థిక సాయం

ప్రజాశక్తి - పెద్దాపురం

ప్రమాదవశాత్తు విద్యుత్ షాక్‌కు గురై ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న పిఠాపురం నియోజకవర్గానికి చెందిన షేక్ మస్తాన్ శివగంగ కుటుంబానికి కుడా చైర్మన్ తుమ్మల బాబు రూ.50 వేల చెక్కు అందజేశారు. స్థానిక సామర్లకోట రహదారిలోని జనసేన పార్టీ కార్యాలయంలో గురువారం ఆయన ఈ చెక్కును అందజేశారు. ఈ కార్యక్రమంలో గొర్రెల అచ్చారావు, శివ బాలయోగి, మామిడాల వెంకన్న, పడాల శివ, కుప్పిరెడ్డి నాగబాబు పాల్గొన్నారు.

గ్రామ కార్యదర్శులకు 'పెసా' శిక్షణ ప్రారంభం

ప్రజాశక్తి - సామర్లకోట

గిరిజన మండలాల్లో అభివృద్ధికి సంబంధించి పెసా చట్టాన్ని సమర్థవంతంగా అమలు చేసేందుకు వీలుగా ఇస్తున్న శిక్షణలను పంచాయతీ కార్యదర్శులు ఉపయోగించుకోవాలని సామర్లకోట విస్తరణ శిక్షణా కేంద్రం ప్రిన్సిపల్ జె.వేణుగోపాల్ అన్నారు. గిరిజన మండలాల్లోని పంచాయతీ కార్యదర్శులకు రెండు రోజులపాటు జరిగే శిక్షణ కార్యక్రమాలు మొదటి బ్యాచ్‌కు గురువారం సామర్లకోట విస్తరణ శిక్షణ కేంద్రంలో శిక్షణ ప్రారంభించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపల్ వేణుగోపాల్ మాట్లాడుతూ గిరిజన ప్రాంతాల్లో ప్రజల జీవన విధానాల్లో మార్పులు తీసుకొస్తూ అభివృద్ధిని జరిగించేందుకు పెసా చట్టాన్ని రాష్ట్ర ప్రభుత్వం అందుబాటులోకి తీసుకొచ్చిందన్నారు. దీనికి సంబంధించి ఎప్పటికే మండల స్థాయి అధికారులకు శిక్షణలు పూర్తి చేయగా ప్రస్తుతం పంచాయతీ కార్యదర్శులకు శిక్షణను అందిస్తున్నట్లు చెప్పారు. వాటిని సద్వినియోగం చేసుకొని మండలాల్లో, గ్రామాల్లో సిబ్బందికి, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులకు, సెక్షనాలు ఇవ్వడం ద్వారా వారికి పూర్తిస్థాయిలో అవగాహన కల్పించాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎపిఐఎస్‌ఆర్డి ఆర్‌డి శ్రీదేవి, డిప్యూటీ డైరెక్టర్ రామానాదం, ఇటిసి వైస్ ప్రిన్సిపల్ కృష్ణమోహన్, శిక్షణా కేంద్ర ఫ్యాకల్టీలు పి.శ్రీనివాసరావు, పి.ప్రసాదరావు, చక్రపాణి, నిహారిక, పద్మజ, ఆంజనేయులు, కంప్యూటర్ ఫాకల్టీలు మొహిద్దీన్ ఖాజా, జగదీశ్ పాల్గొన్నారు.

ప్రభుత్వ వైఫల్యాలపై సోషల్ మీడియా దృష్టి

ప్రజాశక్తి-ప్రత్తిపాడు

ప్రభుత్వ వైఫల్యాలను ప్రజల్లోకి తీసుకువెళ్లే బాధ్యత సోషల్ మీడియాదేని వైసిపి ప్రత్తిపాడు నియోజకవర్గ కో ఆర్డినేటర్ ముద్రగడ గిరిబాబు అన్నారు. కిర్లంపూడిలోని ముద్రగడ నివాసంలో గురువారం నియోజకవర్గ సోషల్ మీడియా సభ్యులు గిరిబాబును మర్యాదపూర్వకంగా కలిశారు. గిరిబాబు మాట్లాడుతూ శుక్రవారం రౌతులపూడి మండలం ములగపూడి నుంచి పరిచయ కార్యక్రమంతో ప్రారంభిస్తానని తెలిపారు. నియోజకవర్గంలో సోషల్ మీడియా సభ్యులు వివాదాలకు తావు లేకుండా సోషల్ మీడియా సభ్యులు పని చేయాలన్నారు. ప్రభుత్వ వైఫల్యాలను ప్రజలకు తీసుకువెళ్లి పార్టీని బలోపేతం చేసి వైఎస్.జగన్‌ను మళ్లీ ముఖ్యమంత్రిని చేయాలని పిలుపునిచ్చారు.

పేదల సొంతింటి కల నెరవేరుస్తాం

ప్రజాశక్తి-తుని

పేద బలహీన వర్గాల ప్రజలకు సొంతింటి కల నెరవేర్చడమే కూటమి ప్రభుత్వ లక్ష్యమని టిడిపి పొలిట్‌బ్యూరో సభ్యుడు యనమల రామకష్ణుడు అన్నారు. గురువారం తేటగుంటలోని పార్టీ కార్యాలయంలో పెద్దాపురం ఆర్‌డిఒ శ్రీరమణి, మున్సిపల్, హౌసింగ్, రెవెన్యూ శాఖ అధికారులతో ఆయన సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా యనమల మాట్లాడుతూ తుని నియోజకవర్గంలో ఏడు నెలల పరిపాలల్లో రూ.17 కోట్లతో అభివృద్ధి పనులు చేపట్టినట్టు తెలిపారు. గ్రామీణ ప్రాంత పేదలకు ప్రజలకు మూడు సెంట్ల భూమి, పట్టణ పేదలకు రెండు సెంట్ల భూమి కూటమి ప్రభుత్వం పంపిణీ చేయాలని తీర్మానం చేసుకున్నట్టు తెలిపారు. తుని మున్సిపాలిటీ పరిధిలో 150 ఇళ్ల స్థలాలు పట్టణ పేదలకు మంజూరు చేశాబమని, ఖాళీగా ఉన్న ఇళ్ల స్థలాలను రెన్యువల్ చేసే ప్రక్రియ చేపట్టాలని అధికారులకు తెలిపారు. ఈ సమావేశంలో తుని మున్సిపాలిటీ కమిషనర్ కె.వెంకటరావు, కోటనందూరు ఎంపిడిఒ పి.వెంకటనారాయణ, తుని తహశీల్దారు జివిఎస్.ప్రసాద్ పాల్గొన్నారు.

సదస్సులో ప్రసంగిస్తున్న డాక్టర్ రామభద్ర రాజు

రబీ సాగులో సస్యరక్షణ కీలకం

ప్రజాశక్తి- పెద్దాపురం

రబీ సీజన్‌లో పంటలను చీడపీడలు ఆశించకుండా సస్యరక్షణ పాటించటం వల్ల అధిక దిగుబడులు సాధించవచ్చని స్థానిక వ్యవసాయ పరిశోధన స్థానం అధిపతి డాక్టర్ ఎం.రామభద్ర రాజు అన్నారు. గురువారం స్థానిక వ్యవసాయ పరిశోధన కేంద్రంలో ఉమ్మడి తూర్పు గోదావరి జిల్లా పరిధిలోని వ్యవసాయ శాఖ అధికారులు, ఏరువాక కేంద్రం శాస్త్రవేత్తలు, రైతులతో నిర్వహించిన 'శిక్షణ-సందర్శన' సదస్సుకు ఆయన అధ్యక్షత వహించి ప్రసంగించారు. దాళ్లలో సాగు చేస్తున్న వరి, మొక్కజొన్న, అపరాలు, మామిడి, జీడిమామిడి పంటలపై సమగ్రమైన సస్యరక్షణ పద్ధతులు పాటించటం ద్వారా స్థిరమైన దిగుబడులు సాధించవచ్చన్నారు. ప్రస్తుతం వరిలో కాండం తొలుచు పురుగు, కాండం కుళ్లు తెగులు కొంతమేర ఆశించిందన్నారు. దాళ్లలో సాగు చేస్తున్న వరి, మొక్కజొన్న, అపరాలు, సెనగ, మినుము పంటలు ఆరోగ్యంగానే ఉన్నాయన్నారు.

ప్రగతి కళాశాలలో రక్తదాన శిబిరం

ప్రజాశక్తి-గండేపల్లి

ప్రగతి ఇంజనీరింగ్ కళాశాలలో ఎన్‌ఎస్‌ఎస్ విభాగం, ఎన్‌సిసి, ప్రగతి మెకానికల్, డేటా సైన్స్ ఆధ్వర్యాన గురువారం రక్తదాన శిబిరం నిర్వహించారు. రాజమండ్రి జిజిహెచ్ ఆఫీసర్ డాక్టర్ సుజాత పర్యవేక్షణలో ఈ శిబిరం నిర్వహించారు. ప్రగతి ఇంజనీరింగ్ కళాశాల చైర్మన్ డాక్టర్ పి.కృష్ణారావు మాట్లాడుతూ తమ కళాశాల ఎన్‌ఎస్‌ఎస్ విభాగం, ప్రగతి మెకానికల్, డేటా సైన్స్, ఐటి సైబర్ సెక్యూరిటీ ఇంజినీరింగ్ నిర్వహిస్తున్న రక్తదాన శిబిరానికి గవర్నమెంట్ జనరల్ హాస్పిటల్ రాజమండ్రి వారు అందిస్తున్న సహకారానికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కళాశాల డైరెక్టర్ డాక్టర్ కె.సత్యనారాయణ, ఎన్‌ఎస్‌ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్ పి.రాజశేఖర్ ఫణీంద్ర, ఎ.ఫణి భాస్కర్, ఫ్యాకల్టీ కో ఆర్డినేటర్, జి.రవి కుమార్, ప్రవీణ్, భాను దుర్గేశ్ పి.విద్యార్థి సమన్వయకర్తలుగా వ్యవహరించారు.

తీర్థంలో సైకిల్ స్టాండ్‌కు వేలం

ప్రజాశక్తి -కరప

చొల్లంగి అమావాస్య తీర్థంలో సైకిల్ స్టాండ్ పెట్టుకునేందుకు వెలంపేటలో ఈ నెల 24న వేలం నిర్వహిస్తున్నట్లు ఎంపిడిఒ అనుపమ తెలిపారు. తీర్థం ఈ నెల 29న జరుగుతున్న సందర్భంగా సైకిల్ స్టాండ్ పెట్టుకునేందుకు చొల్లంగి దేవాలయం వద్ద బహిరంగ వేలం ఏర్పాటు చేసినట్టు తెలిపారు. ఈ వేలంలో పాల్గొనేందుకు ఆసక్తి కలిగిన పాటదారులు ధరావతు చెల్లించి పాల్గొనవచ్చునని ఎంపిడిఒ పేర్కొన్నారు.

పలు అభివృద్ధి పనుల పరిశీలన

ప్రజాశక్తి-గొల్లప్రోలు

పలు అభివృద్ధి కార్యక్రమాలను కాకినాడ ఎంపీ తంగెళ్ల ఉదయ శ్రీనివాస్ పరిశీలించారు. ఇటీవల 10వ వార్డులో నిర్మించిన సిసి రోడ్డు, డంపింగ్ యార్డులోని ప్రహరీ నిర్మాణ పనుల నాణ్యతను పరిశీలించారు. అనంతరం అధికారులతో మాట్లాడారు. అభివృద్ధి పనుల్లో నాణ్యత లోపించకూడదని ఆదేశించారు. గొల్లప్రోలు కమిషనర్ ఎన్.కనకారావు, నగర పంచాయతీ వైస్ చైర్మన్ గంధం నాగేశ్వరావు, జనసేన నాయకులు బస చిట్టిబాబు, బలిరెడ్డి గంగబాబు, పేకేటి నాగేశ్వరావు పాల్గొన్నారు.

గుడ్ టచ్, బ్యాడ్ టచ్‌పై అవగాహన

ప్రజాశక్తి-కరప

స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో గురువారం ఎంఇఒలు కెబి.కృష్ణవేణి, పి.సత్యనారాయణ ఆధ్వర్యంలో బాలల లైంగిక వేధింపులపై గుడ్ టచ్ బ్యాడ్ టచ్ హెచ్‌ఎంలు, పంచాయతీ కార్యదర్శులు, మహిళా పోలీస్ సిబ్బందికి అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఎంఇఒ కృష్ణవేణి మాట్లాడుతూ బడికి వెళు తున్న బాలలు లైంగిక వేధింపులకు గురికాకుండా ఉండేందుకు ప్రైవేట్ శరీర భాగాలు, భద్రతా నియమాలు, సురక్షితమైన స్పర్శ, అను సురక్షిత స్పర్శ వంటి వాటిపై శిక్షణ ఇవ్వడం జరిగింది. 12 ఏళ్ల లోపు బాల బాలికలు వేధింపుల నుంచి రక్షించుకునేందుకు 1098 నెంబర్‌కు ఫోన్ చేసి రక్షణ పొందవచ్చన్నారు.

విద్యార్థులకు వ్యాసరచన పోటీలు

ప్రజాశక్తి-గొల్లప్రోలు

మండలంలోని చేబ్రోలు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో గురువారం సిఐటియు అధ్వర్యంలో 75వ గణతంత్ర దినోత్సవం సందర్భంగా భారత రాజ్యాంగ ప్రాముఖ్యత అనే అంశంపై వ్యాసరచన పోటీలు నిర్వహించారు. ఈ సందర్భంగా సిఐటియు మండల నాయకులు ఓరుగంటి నందీశ్వరుడు మాట్లాడుతూ భారత రాజ్యాంగాన్ని ప్రతి ఒక్కరూ తెలుసుకోవాలని భారత రాజ్యాంగ పరిధికి లోబడి ప్రభుత్వాలు ప్రజలకు పాలన అందించాలని అన్నారు. నేటి విద్యార్థిని విద్యార్థులు భారత రాజ్యాంగం కోసం పౌర విధులు హక్కులు వాటికోసం అవగాహన కలిగి ఉండాలని అన్నారు. ఇన్‌ఛార్జి హెచ్‌ఎం డి.వీరాస్వామి, అధ్యాపకులు వై.వీరభద్రం పాల్గొన్నారు.

రాజశేఖర్‌ను గెలిపించాలని విజ్ఞప్తి

ప్రజాశక్తి-జగ్గంపేట

రానున్న పట్టుభద్రుల ఎంఎల్‌సి కూటమి అభ్యర్థి పేరాబత్తుల రాజా శేఖర్‌ను గెలిపించాలని ఎంఎల్‌ఎ జ్యోతుల నెహ్రూ, ఎంఎల్‌సి వేపాడ చిరంజీవి పిలుపునిచ్చారు. స్థానిక తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో జిల్లా టిడిపి అధ్యక్షుడు జ్యోతుల నవీన్ అధ్యక్షతన ఎంఎల్‌సి ఎన్నికలపై ముఖ్య నాయకుల సమావేశం నిర్వహించారు. ముఖ్య అతిథులుగా ఎంఎల్‌ఎ జ్యోతుల నెహ్రూ, పరిశీలకునిగా ఎంఎల్‌సి వేపాడ చిరంజీవి రావు, అభ్యర్థి పేరా బత్తుల రాజశేఖర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా రాజశేఖర్ మాట్లాడుతూ తనను గెలిపిస్తే పట్టభద్రుల సమస్యల పరిష్కారం కోసం అందుబాటులో ఉంటానని తెలిపారు. ఈ కార్యక్రమంలో కోర్పు లచ్చయ్య దొర, ఎస్‌వివిఎస్ అప్పలరాజు, తోట గాంధీ, మారిశెట్టి భద్రం, కొత్త కొండబాబు, కోర్పు సాయి తేజ, పోతుల మోహనరావు, మంగరౌతు రామకృష్ణ పాల్గొన్నారు.

కార్టూ'నిజం'



ఘనంగా మంత్రి లోకేష్ పుట్టినరోజు

టిడిపి జాతీయ కార్యదర్శి, మంత్రి నారా లోకేష్ పుట్టినరోజును జిల్లావ్యాప్తంగా గురువారం ఘనంగా నిర్వహించారు.

ప్రజాశక్తి-యంత్రాంగం

కాకినాడ రూరల్ మాజీ ఎంఎల్‌ఎ పిల్లి సత్యనారాయణ మూర్తి అనంత లక్ష్మి వలసపాకలలోని తమ నివాసంలో టిడిపి నాయకులు, కార్యకర్తలు, అభిమానుల మధ్య లోకేష్ పుట్టిన రోజు సందర్భంగా కేకు కట్ చేసి పంచిపెట్టారు.

టిడిపి నాయకుడు కటకంశెట్టి వెంకట ప్రభాకర్ (బాబీ) ఆధ్వర్యంలో సర్పవరం జంక్షన్ స్పందన ఫంక్షన్ హాల్లో ఘనంగా నిర్వహించారు. రోటరీ క్లబ్ సౌజన్యంతో మెగా రక్తదానం శిబిరం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రూరల్ ఎంఎల్‌ఎ పంతం నానాజీ, జన సేన నాయకులు పాల్గొని కేక్ కట్ చేశారు. ఈ సందర్భంగా పంతం నానాజీ మాట్లాడారు. ఈ కార్యక్రమంలో కరెడ్ల గోవింద్, బండారు మురళి, టిడిపి మండల అధ్యక్షుడు సీతయ్య దొర, గౌడ్ కార్పొరేషన్ రాష్ట్ర డైరెక్టర్ మట్టా ప్రకాష్ గౌడ్, మాల కార్పొరేషన్ రాష్ట్ర డైరెక్టర్ కొల్లాబత్తుల అప్పారావు, తాటికల వీరబాబు, కరప మాజీ ఎంపిపి గొల్లపల్లి శ్రీనివాస్, కాకర్లపల్లి చలపతి, గుడాల లోవరాజు, దాసరి దొరబాబు, మార్కండేయులు, సత్తిబాబు, కర్రి శీను, చిట్టిబాబు, ఏటుకూరి నాగమణి, లావణ్య పాల్గొన్నారు.

కాజులూరు కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ మండలంలోని గొల్లపాలెంలో లోకేష్ ఫౌండేషన్ గౌరవ అధ్యక్షులు చుండ్రు వీర్రాజు చౌదరి స్వగహంలో భారీ కేకును కట్ చేశారు. ఈ సందర్భంగా మంత్రి సుభాష్ మాట్లాడుతూ రాష్ట్రంలో తెలుగుదేశం ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక గత ప్రభుత్వంలో నిర్లక్ష్యం వహించిన రోడ్లను యుద్ధ ప్రాతిపదికన నిర్మిస్తున్నట్టు తెలిపారు. శీల సర్పంచ్ కోమలి వెంకటరమణ, కోట తాతబ్బాయి, డేగల వెంకట సతీష్, వనుం వీరబ్రహ్మం పాల్గొన్నారు.

తాళ్లరేవు వడ్లమూరి సతీష్ ఆధ్వర్యంలో లోకేష్ పుట్టినరోజు వేడుకలను ఘనంగా నిర్వహించారు. జక్కల ప్రసాద్ బాబు, అల్లూరి రామకృష్ణంరాజు, వడ్లమూరి సతీష్, వనమాడి రాంబాబు, గుత్తాల రాంబాబు, వెంట్రు శ్రీను, బట్రాజు దుర్గ బాబు, కన్నీడి నాగేంద్ర, దున్న సింహాద్రమ్మ, ఊడ రాంబాబు పాల్గొన్నారు

శంఖవరం మండలం అన్నవరంలో రైల్వే స్టేషన్ రహదారిలో ఎన్‌టిఆర్ విగ్రహం వద్ద టిడిపి నాయకులు న్యాయవాది రాజాల చిట్టిబాబు ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా చిట్టిబాబు మాట్లాడుతూ రాష్ట్రానికి పరిశ్రమలు రావాలంటే మంత్రి లోకేష్ తనదైన శైలిలో ప్రత్యేక శ్రద్ధ కనబరచడం అభినందియమన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక టిడిపి నాయకులు మాజీ సర్పంచ్ ఎం.నరసయ్య, బి.సత్తిబాబు, పి.సతీష్, కె.కృష్ణ, ఎస్.సురేష్, బి.సురేష్, జి.రాజేష్, టి.రమణ, ఎస్.మహేష్ పాల్గొన్నారు.

పెద్దాపురం స్థానిక సుధా కాలనీలోని టిడిపి కార్యాలయంలో ఎంఎల్‌ఎ నిమ్మకాయల చినరాజప్ప ఆధ్వర్యంలో వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నిమ్మకాయల రంగనాగ్, కాకినాడ రామారావు, మార్ని చిన్న, టిడిపి పట్టణ అధ్యక్షులు రంధి సత్యనారాయణ, మండల అధ్యక్షులు కొత్తెం వెంకట శ్రీనివాసరావు, ఎలిశెట్టి నాని, జల్దాని సుబ్రహ్మణ్యం, రేలంగి వెంకటరావు, చాగంటి గోపాలకృష్ణ పాల్గొన్నారు.

కాజులూరులో కేక్ కట్ చేస్తున్న మంత్రి సుభాష్

గ్రావెల్ ట్రాక్టర్ స్వాధీనం

ప్రజాశక్తి-గొల్లప్రోలు

మండలంలోని చందుర్తిలో గ్రామ శివారున పోలవరం పుష్కర కాలువ గట్టు నుంచి అక్రమంగా తరలిస్తున్న గ్రావెల్ ట్రాక్టర్‌ను గురువారం గ్రామ రెవెన్యూ అధికారులు స్వాధీనం చేసుకున్నారు. అనంతరం గొల్లప్రోలు పోలీసులకు అప్పగించారు, ట్రాక్టర్ డ్రైవర్ వాసంశెట్టి శ్రీనుపై ఎస్ఐ ఎన్.రామకష్ణ కేసు నమోదు చేశారు.

జాతీయ రహదారి భద్రత వారోత్సవాల ముగింపు

ప్రజాశక్తి - యానాం

కేంద్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు భారత ప్రభుత్వం యువజన వ్యవహారాలు, క్రీడా మంత్రిత్వ శాఖ నెహ్రూ యువ కేంద్ర ఆధ్వర్యంలో ఏడు రోజులపాటు నిర్వహించిన జాతీయ రహదారి భద్రతా వారోత్సవాలు గురువారం ఘనంగా ముగిశాయి. ఈ సందర్భంగా జిల్లా యువజన అధికారి తిర్రి గోపి మాట్లాడుతూ పోలీస్ శాఖ సహకారంతో ట్రాఫిక్ నిబంధనలపై వాహనదారులకు అవగాహన సదస్సులు నిర్వహించామన్నారు. ఆఖరి రోజు చిన్నా సెంటర్, పాత బస్టాండ్, కొత్త బస్టాండ్ ప్రాంతాల్లో హెల్మెట్ వినియోగంపై అవగాహన కల్పించామన్నారు. ఈ కార్యక్రమంలో నేతాజీ సుభాష్ చంద్రబోస్ గవర్నమెంట్ ఐటిఐ కళాశాల ఎన్ఎస్ఎస్ యూనిట్ సభ్యుడు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ పాలిటెక్నిక్ కాలేజ్ ఎన్ఎస్ఎస్ యూనిట్ సభ్యులు ఉత్సాహంగా పాల్గొన్నారని తెలిపారు. వాలంటీర్లకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. వాలంటీర్లకు ట్రాఫిక్ ఎస్ఐ శేరు నూకరాజు ద్వారా సర్టిఫికెట్స్ అందించామన్నారు.

ఉపాధ్యాయ దంపతులు గంగరాజు, నీలిమ

ఢిల్లీ గణతంత్ర వేడుకలకు ఉపాధ్యాయ దంపతులకు ఆహ్వానం

ప్రజాశక్తి -యానాం

యానాం ప్రభుత్వ పాఠశాల ఉపాధ్యాయ దంపతులు కామాడి గంగరాజు, నీలిమలకు న్యూఢిల్లీలో జరిగే గణతంత్ర దినోత్సవ వేడుకలకు ఆహ్వానం అందింది. యానాంలోని మెట్టకూరులో తమ ఇంటిపై, యానాం విద్యుత్ శాఖ ప్రోత్సాహంతో రూ.2,25,000 (రూ.78,000 సబ్సిడీ) పెట్టుబడితో పిఎం సూర్య ఘర్ మఫ్ట్ బిజిటీ యోజన' స్కీమ్ ద్వారా 3 కెవి రూఫ్‌టాప్ సోలార్ ప్లాంట్‌ను ఏర్పాటు చేసుకోవడంతో ఈ అవకాశం వచ్చింది.

ఆదిత్య ప్రొఫెసర్‌కు రమేష్ డాక్టరేట్

ప్రజాశక్తి - గండేపల్లి

ఆదిత్య కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్ టెక్నాలజీ కళాశాల అసిస్టెంట్ ప్రొఫెసర్ ఎస్ఎన్‌వివిఎస్‌సి. రమేష్‌కు హిమాచల్ ప్రదేశ్‌లోని అర్ని యూనివర్సిటీ డాక్టరేట్ ప్రదానం చేసినట్టు విద్యాసంస్థల వైస్ చైర్మన్ డాక్టర్ నల్లమిల్లి సతీష్ రెడ్డి తెలిపారు.ఆదిత్య యూనివర్సిటీ ప్రొఫెసర్ డాక్టర్ డోలా సంజయ్ ఎస్.సహకారంతో ఎస్ఎన్‌వివిఎస్‌సి.రమేష్ సమర్పించిన సిద్ధాంతానికి ఈ డాక్టరేట్ అందించినట్టు తెలిపారు. డాక్టర్ రమేష్‌ను విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ ఎన్.శేషా రెడ్డి, వైస్ చైర్మన్ డాక్టర్ ఎన్.సతీష్ రెడ్డి, క్యాంపస్ డైరెక్టర్ డాక్టర్ ఎం.శ్రీనివాసరెడ్డి, కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ రమేష్ ఆదిరెడ్డి, డీన్ డాక్టర్ పిఎస్‌వివిఎస్ఆర్.కుమార్, డాక్టర్ వైకెఎస్.సుబ్బారావు అభినందించారు.

బీచ్ రోడ్డుకు మరమ్మతులు

ప్రజాశక్తి-యు.కొత్తపల్లి

తుపాను సమయాలలో అలల తాకిడికి ధ్వంసమైన ఉప్పాడ, కాకినాడ బీచ్ రోడ్డుకు కూటమి ప్రభుత్వం రావడంతో మోక్షం కలిగింది. గురువారం అధికారులు ధ్వంసమైన బీచ్ రోడ్డుకు ఎట్టకేలకు మరమ్మత్తులు చేపడుతున్నారు. కొన్నేళ్లుగా బీచ్ రోడ్డు గుంతల మయంగా ఉండడంతో వాహనదారులు నరకయాతన చూశారు. సంక్రాంతి పండుగ లోగా రోడ్లన్నీ మరమ్మతులు చేపట్టాలని కూటమి ప్రభుత్వం ఆదేశాలు ఇవ్వడంతో పండుగ వెళ్ళిన వెంటనే బీచ్ రోడ్డు గుంతలు పూడ్చి రోడ్డు పనులు చేపట్టారు. ఈ రోడ్డు పనులను కాకినాడ ఎంపీ తంగెళ్ల ఉదయ శ్రీనివాస్ పరిశీలించారు.

నేడు పలు గ్రామాలకు విద్యుత్ నిలిపివేత

ప్రజాశక్తి - సామర్లకోట

సామర్లకోట విద్యుత్ సబ్ స్టేషన్ పరిధిలో 11 కెవి.ఫీడర్లు, ట్రీ కటింగ్ మరమ్మతుల్లో భాగంగా శుక్రవారం ఉదయం 7 గంటల నుండి మధ్యాహ్నం ఒంటి గంట వరకు ఉండూరు, పి.వేమవరం, కాపవరం, గొంచాల, బ్రహ్మానందపురం, చంద్రంపాలెం, నవర, వికె.రాయపురంలో విద్యుత్ సరఫరాకు అంతరాయం కలుగుతుందని ఇఇ ప్రభాకర్ తెలిపారు.

విద్యార్థుల పారిశ్రామిక సందర్శన

ప్రజాశక్తి-గండేపల్లి

సూరంపాలెం ఆదిత్య తృతీయ సంవత్సరం అగ్రి కల్చర్ ఇంజనీరింగ్ విద్యార్థులు పారిశ్రామిక సందర్శనలో భాగంగా విశాఖపట్నంలోని హార్మోనీ ఫుడ్స్ ప్రయివేట్ లిమిటెడ్‌ను సందర్శించారు. ఈ ప్లాంట్‌లో టెక్నికల్ సిబ్బంది ప్లాంట్ కెపాసిటీ ఒకరోజుకు 300 టన్నుల ఉత్పత్తి అవుతుందని, ప్లాంట్ యొక్క వివిధ దశల పనితీరు గురించి విద్యార్థులకు వివరించారు. ఆదిత్య విద్యా సంస్థల చైర్మన్ డాక్టర్ ఎన్.శేషారెడ్డి, యూనివర్సిటీ ప్రో ఛాన్సలర్. డాక్టర్ ఎన్.సతీష్ రెడ్డి, డిప్యూటీ ప్రో ఛాన్సలర్ డాక్టర్ ఎం.శ్రీనివాస్ రెడ్డి, ప్రో వైస్ ఛాన్సలర్ డాక్టర్ రమాశ్రీ, అసోసియేట్ డీన్ డాక్టర్ ఎంవి.రాజేష్ మరియు విభాగాధిపతి డాక్టర్ కష్ణ కాంత్ విద్యార్థులను అభినందించారు.

ఆదిత్య విద్యార్థులకు ప్లేస్‌మెంట్

ప్రజాశక్తి-గండేపల్లి

ఆదిత్య కాలేజ్ ఆఫ్ ఫార్మసీ కళాశాల బి.ఫార్మసీ నాలుగో సంవత్సరం విద్యార్థులు 13 మందికి విశాఖపట్నంలోని సినర్జీ కంపెనీలో ప్లేస్‌మెంట్ సాధించారని ప్రిన్సిపల్ డాక్టర్ కె.రవి శంకర్ తెలిపారు. ఎంపికైన వారికి వార్షిక వేతనం రూ.2.40 లక్షలని తెలిపారు. ఉద్యోగాలు పొందిన ఎం.కిరణ్‌కుమార్, ఎండీ.షాహుల్, జె.శివ, పి.సత్యప్రవీణ్, లోకేష్ కుమార్, వి.ఊర్మిళ, ముఖేష్ కుమార్, అవినాష్ కుంద్రల్, అనీష్ శర్మ, అవిజిత్ నాయక్, ఎం.ప్రదీప్, సుభాంకర్ రాయ్, ఎండీ.ఇర్షాద్‌కు అభినందనలు తెలిపారు.

ప్రణాళికాబద్ధంగా రోడ్ డెవలప్‌మెంట్ ప్లాన్

ప్రజాశక్తి - రాజమహేంద్రవరం

నగరంలో రోడ్ డెవలప్‌మెంట్ ప్లాన్‌ను ప్రణాళికాబద్ధంగా అమలు చేయాలని పట్టణ ప్రణాళికా విభాగం అధికారులను కమిషనరు కేతన్ గార్గ్ ఆదేశించారు. గురువారం నగరంలోని దానవాయిపేట రోడ్డు, గోరక్షణపేట నుంచి ఎవి.అప్పారావు రోడ్డులకు సంబంధించిన రోడ్ డెవలప్‌మెంట్ ప్లాన్‌లను పట్టణ ప్రాణాళికా విభాగము అధికారులతో కలిసి ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ నగరంలో రోడ్లను అభివృద్ధి చేస్తున్నామన్నారు. రోడ్ల విస్తరణ కోసం స్థలాన్ని స్వచ్ఛందంగా ఇచ్చిన వారికి టిడిఆర్‌లు ఇస్తామని తెలిపారు. దానవాయిపేట జాగృతి బ్లడ్ బ్యాంకు రోడ్లలో టిడిఆర్ కోసం వచ్చిన దరఖాస్తులను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. కోరుకొండ రోడ్, ఈస్ట్ రైల్వే స్టేషన్ రోడ్ విస్తరణ కార్యక్రమం చేపడుతున్నామని, వారికి కూడా టిడిఆర్‌లు ఇస్తామని తెలిపారు. 2027 సంవత్సరములో జరుగనున్న పుష్కరాలను దృష్టిలో పెట్టుకొని నగరాభివృద్ధితో పాటు రోడ్ల విస్తరణకు కూడా సమగ్రమైన ప్రణాళికలు సిద్ధం చేస్తున్నామని తెలిపారు. అందులో భాగంగా రోడ్ డెవలప్ మెంటు ప్లానులను సిద్ధం చేస్తున్నామన్నారు. ప్రధాన రహదారులతో పాటు దానవాయిపేట, ప్రకాష్ నగర్ వంటి ప్రాంతాల్లో అంతర్గత రహదారులను కూడా అభివృద్ధి ప్రణాళికలు తయారు చేస్తామని తెలిపారు. ఆయన వెంట సిటీ ప్లానరు కోటయ్య, డిప్యూటీ సిటీ ప్లానరు సత్యనారాయణరాజు, ప్లానింగ్ సెక్రటరీలు పాల్గొన్నారు.

రోడ్డు మ్యాప్‌ను పరిశీలిస్తున్న కమిషనర్ కేతన్‌గార్గ్

పలుచోట్ల పశు వైద్య శిబిరాలు

ప్రజాశక్తి - సీతానగరం

గురువారం జాతీయ పశు వ్యాధి నియంత్రణ పథకంలో భాగంగా మండల పశుసంవర్ధక శాఖ వైద్యులు డాక్టర్ ఫణీంద్ర ఆధ్వర్యంలో వంగలపూడి ఆర్.ఎస్.కె లో ఉచిత పశు వైద్య శిబిరం నిర్వహించారు. 82 పశువులకు,70 జీవాలకు చికిత్సలు చేశారు. 53 మంది పశువుల రైతులు లబ్ధి పొందారు. పాడి పెంపకంలో శాస్త్రీయ యాజమాన్య పద్ధతులపై డాక్టర్ ఫణీంద్ర రైతులకు అవగాహన కలిగించారు. అనంతరం రైతులకు ఉచిత మందులు, పశువులకు నట్టల నివారణ మందులు, పశు వ్యాధి చికిత్సలు, గర్భకోశ వ్యాధుల చికిత్సలు, జీవాలకు టీకాలు పంపిణీ చేసారు.ఈ కార్యక్రమం నందు సర్పంచ్ కొంచా అన్నపూర్ణ, కూటమి నాయకులు, ఏ హెచ్ ఏ లు గీతిక, సుధాకర్, యాస్మిన్, వెంకటేశ్వర్లు, చిట్టిబాబు, గోపా లమిత్ర పోశారావు తదితర సిబ్బంది పాల్గొన్నారు.

గోకవరం : జిల్లా పశుసంవర్ధక శాఖ ఆధ్వర్యంలో నిర్వహిస్తోన్న ఉచిత పశు వైద్య శిబిరాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని మండల వైద్యధికారిణి అనిత అన్నారు. గురువారం గుమ్మళ్లదొడ్డిలో ఉచిత పశు వైద్య శిబిరం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆమె పాల్గొన్నారు. నట్టల నివారణ మందులు పంపిణీ, వ్యాధినిరోధిక టీకాలు, పశువులలో వచ్చే గర్భకోశ సంబంధించిన వ్యాధులు, చూడి పరీక్షలు, లేగ దూడలలో ఏలిక పాముల నివారణకు మందులు అందించారు. ఈ సర్పంచ్ శరకణం రామలక్ష్మి, ఎంపిటిసి సభ్యులు కోట సత్యవతి, నాయకులు, పశు వైద్య సిబ్బంది, రిలయన్స్ ఫౌండేషన్ సిబ్బంది పాల్గొన్నారు.

ఛాగల్లులో పశువైద్య శిబిరం

చాగల్లు : చాగల్లు మండలం మర్కొండపాడులో గురువారం పశు సంవర్ధక శాఖ ఆధ్వర్యంలో డాక్టర్ యు.ముకేశ్ పర్యవేక్షణలో పశు వైద్య శిబిరం ప్రారంభించారు. 92 పశువులకు, 48 దూడలకు, 129 కోళ్లకు నట్టల నివారణ మందులు, లంపి చర్మ వ్యాధి సోకుండా 74 పశువులకు, గొంతువాపు వ్యాధి రాకుండా 292 పశువులకు, కొక్కెర వ్యాధి కారకుండా 400 కోళ్లకు నివారణ టీకాలు వేశారు. పశువులకు బాహ్య పరాన్న జీవుల నిర్మూలన, గర్భకోశ వ్యాధుల చికిత్స -18, చూడు పరీక్షలు-14 పశువులకు చేశారు. 67 మంది పాడిరైతులు పాల్గొన్నారు. ముఖ్య అతిథులుగా సర్పంచ్ కంద్రిక లక్ష్మి, ఎంపిపి మట్టా వీరాస్వామి, వివిధ పార్టీల నాయకులు, సుంకవల్లి రమేష్, ఉప్పులూరి చిరంజీవి, పశు సహాయ సిబ్బంది పాల్గొన్నారు.

మత్తు పదార్థాల అనర్థాలపై అవగాహన

ప్రజాశక్తి-పిఠాపురం

మండలంలోని మల్లం జెడ్‌పి ఉన్నత పాఠశాల విద్యార్థులకు పిఠాపురం రూరల్ ఎస్ఐ గుణశేఖర్ ఆధ్వర్యంలో మత్తుపదార్థాల అనర్థాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ గంజాయి, తదితర మత్తు పదార్థాల వాడకం వల్ల ఆరోగ్యం క్షీణించడమే కాదు ప్రాణాపాయం తలెత్తి జీవితాలు నాశనమవుతాయన్నారు. చదువుపై దృష్టి సారించాలన్నారు. ఎలాంటి చెడు వ్యసనాలకు బానిసలు కాకుండా ఉద్యోగాలే లక్ష్యంగా ఇప్పటి నుంచీ సిద్ధం అవ్వాలన్నారు. ప్రస్తుత పరిస్థితుల్లో సైబర్ మోసాల పట్ల అవగాహన ముఖ్యమని పలు సైబర్ మోసాల గురించి విద్యార్థులకు వివరించారు.

భవిత విద్యార్థులకు ఫిజియోథెరపీ

ప్రజాశక్తి - పెద్దాపురం

స్థానిక మహాత్మా గాంధీ మున్సిపల్ పాఠశాల ఆవరణలోని భవిత కేంద్రంలో వికలాంగ బాలలకు నిర్వహిస్తున్న ఫిజియోథెరపీని బాలల తల్లిదండ్రులు సద్వినియోగం చేసుకోవాలని ఎంఇఒ విఆర్‌కె.చౌదరి అన్నారు. గురువారం భవిత కేంద్రంలో నిర్వహించిన ఫిజియోథెరపీ కేంద్రాన్ని ఆయన సందర్శించి పరిశీలించారు. అనంతరం ఆయన తల్లిదండ్రులతో మాట్లాడారు. ఈ ఫిజియోథెరపీ వల్ల శారీరక వైకల్యం ఉన్న బాలలకు సత్ఫలితాలు వస్తున్నందున బాలల తల్లిదండ్రులు క్రమం తప్పక తమ పిల్లలను ఈ ఫిజియోథెరపీ కేంద్రానికి తీసుకురావాలన్నారు. ఈ కార్యక్రమంలో ఫిజియోథెరపిస్ట్ డాక్టర్ అపర్ణ, హెచ్ఎం ఎంఎల్.శివజ్యోతి, భవిత సిబ్బంది బి.దుర్గాప్రసాద్ రెడ్డి, బి.ఆనందరావు తదితరులు పాల్గొన్నారు.

నేడు విద్యుత్ సరఫరాకు అంతరాయం

తాళ్లరేవు : విద్యుత్ ఉపకేంద్రంలో మరమ్మత్తుల నిమిత్తం నేడు ఉదయం 10.00 గంటల నుంచి మధ్యాహ్నం 12.00 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలుపుదల చేయనున్నట్టు ఇఇ ఎన్.ఉదయ భాస్కర్ తెలిపారు. తాళ్లరేవు, సీతారామపురం, కోరంగి, మల్లవరం, పోలేకుర్రు, జార్జిపేట, నీలపల్లి, గాడిమొగ, చినవలసల, పెదవలసల, పత్తిగొంది, బొడ్డుచిన వెంకటాయపాలెంలో సరఫరా ఉండదన్నారు.

చక్కని చేతిరాత భవిష్యత్తుకు పునాది

ప్రజాశక్తి-పిఠాపురం

చక్కని చేతిరాత విద్యార్థి బంగారు భవిష్యత్తుకు పునాది అని జిల్లా విద్యాశాఖ అధికారి పి.రమేష్ అన్నారు. గురువారం జాతీయ చేతిరాత దినోత్సవం సందర్భంగా స్థానిక ఆర్ఆర్‌బి హెచ్ఆర్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో జిల్లాస్థాయి చేతిరాత పోటీలను జిల్లా సైన్స్ ఆఫీసర్ ఎం.శ్రీనివాస వినీల్, జిల్లా చేతిరాత కో ఆర్డినేటర్ బి.అబ్రహాం హన్స్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ పోటీలను జిల్లా విద్యాశాఖ అధికారి పి.రమేష్, డివైఇఒ నాయుడు వెంకటేశ్వరరావు కార్యక్రమాన్ని పర్యవేక్షించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఇన్చార్జి హెచ్ఎం ఎస్.యహియా, ఎస్ఎంసి కమిటీ చైర్మన్ పల్లా లక్ష్మణరావు, రాగం పాదాలు, వివిధ పాఠశాల ఉపాధ్యాయులు విద్యార్థుల తల్లిదండ్రులు ఎస్ఎంసి కమిటీ సభ్యులు, పాఠశాల ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

గ్రామాభివృద్ధికి కృషి చేయాలి

ప్రజాశక్తి-గండేపల్లి

గ్రామంలో పారిశుధ్యం తాగునీరు వంటి సమస్యలు లేకుండా గ్రామాభివద్ధికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని గ్రామ సర్పంచ్ లలిత పంచాయతీ కార్యదర్శి ఫణీంద్ర కుమార్ అన్నారు. గురువారం స్థానిక సచివాలయం వద్ద ఏర్పాటు చేసిన గ్రామసభలో సర్పంచ్ లలిత పాలకవర్గ సభ్యులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, గ్రామంలో పారిశుధ్యం, తడి చెత్త, పొడి చెత్తలను పూర్తిస్థాయిలో సేకరించేదుకు అన్ని విధాల కషి చేస్తున్నామని దీనికి ప్రతి ఒక్కరూ సహకరించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిటిసి సభ్యుడు ఎం.రామకృష్ణ, వార్డు మెంబర్లు, సచివాలయం సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

లుసిడాలో లిప్సికకు ప్రథమ స్థానం

ప్రజాశక్తి - సామర్లకోట

జిల్లాస్థాయిలో లుసిడా (ఇంగ్లిష్ హ్యాండ్ రైటింగ్) పోటీల్లో సామర్లకోట జిల్లా పరిషత్ బాలికోన్నత పాఠశాల విద్యార్థిని బి.లిప్సికకు ప్రథమ స్థానం లభించిదని పాఠశాల హెచ్ఎం యు.మీనా మాధురి తెలిపారు. పిఠాపురం ఆర్బీహెచ్ఎస్ పాఠశాలలో జరిగిన పోటీల్లో కోర్సు డైరెక్టర్‌గా బి.అబ్రాహాం హన్స్, పి.వినీల్, జిల్లా సైన్స్ అధికారులు న్యాయ నిర్ణేతలుగా వ్యవహరించినట్టు తెలిపారు. విజేతైన విద్యార్థినికి బహుమతి ప్రశంసాపత్రం అందజేయగా హెచ్ఎం మీనా మాధురి పాధ్యాయులు విద్యార్థిని అభినందించారు.

మాజీ ఎంపిటిసి సింహాచలం మృతి

ప్రజాశక్తి -రౌతులపూడి

మండలంలోని లచ్చిరెడ్డిపాలెం గ్రామానికి చెందిన మాజీ ఎంపిటిసి సభ్యురాలు చిట్టిమల్ల సింహాచలం (56) బుధవారం రాత్రి గుండెపోటుతో మరణించినట్లు ఆమె కుటుంబ సభ్యులు తెలిపారు. ఆమె మృతి పట్ల పలువురు సంతాపం వ్యక్తం చేశారు.

సత్తెమ్మ ఆలయం వద్ద అన్నదానం

ప్రజాశక్తి - పెద్దాపురం

స్థానిక వరహాలయ్యపేట శివారు సత్తమ్మ పేట సత్తెమ్మ ఆలయం వద్ద గురువారం అమ్మవారి జాతర ముగింపు సందర్భంగా మహా అన్నదానం నిర్వహించారు. ఈ అన్నదాన కార్యక్రమాన్ని సిరికి కృష్ణ, రాయపల్లి వీరబాబు, నాళం నాగేశ్వరరావు, గొర్లి వినాయకుడు, బండారు రాజు, సత్తమ్మ పేట యూత్ సభ్యులు సహాయ సహకారాలు అందించారు.

సదుపాయాలపై పరిశీలన

ప్రజాశక్తి-గొల్లప్రోలు

మండలంలోని కొడవలిలో కలెక్టర్ ఆదేశాల మేరకు గురువారం స్కూల్ డేటా వెరిఫికేషన్‌లో భాగంగా డిప్యూటీ కలెక్టర్ ఎన్‌వివి.సత్యనారాయణ, ఎంపిడిఒ కె.స్వప్న సదుపాయాలను పరిశీలించారు. అనంతరం భోజన సదుపాయాలపై విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు ఉపాధ్యాయులకు పలు సూచనలు చేశారు.

ఘనంగా నేతాజీ జయంతి వేడుకలు

స్వాతంత్ర్య సమరయోధుడు నేతాజీ సుభాష్ చంద్రబోస్ 128వ జయంతి వేడుకలను జిల్లాలోని పలుచోట్ల ఘనంగా నిర్వహించారు.

కాకినాడ స్థానిక ఆదిత్య డిగ్రీ కళాశాల ఎన్ఎస్ఎస్ విభాగం ఆధ్వర్యంలో దేశభక్తి దినోత్సవాన్ని నిర్వహించినట్టు ఆదిత్య, డిగ్రీ, పీజీ కళాశాలల అకడమిక్ డైరెక్టర్ డాక్టర్ బిఇవిఎల్.నాయుడు తెలిపారు. ఆదిత్య డిగ్రీ కళాశాల, పీజీ కళాశాలలో సుభాష్ చంద్రబోస్ చిత్రపటానికి వైస్ ప్రిన్సిపల్ సత్యనారాయణ, క్యాంపస్ ఇన్‌ఛార్జి మూర్తి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారులు తేజేశ్వరరావు, ఐ.గౌరీ ప్రియ, అధ్యాపకులు దివాకర రావు పాల్గొన్నారు.

కాకినాడ రూరల్ స్థానిక రమణయ్యపేట రామాలయం వద్ద ఐడిఎ సభ్యుల ఆధ్వర్యాన ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా కాకినాడ ఐడిఎ కార్యదర్శి డాక్టర్ అడ్డాల సత్యనారాయణ మాట్లాడారు.

సామర్లకోట నేతాజీ ఆశయాలను యువత స్ఫూర్తిగా తీసుకోవాలని జాతీయ ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత స్థానిక బచ్చు ఫౌండేషన్ మున్సిపల్ హైస్కూల్ హెచ్ఎం తోటకూర సాయి రామకష్ణ పేర్కొన్నారు. నేతాజీ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఆయన ఆశయాల సాధనకు కృషి చేయాలన్నారు. ఉపాధ్యాయులు వి.రాజు, జి.గోవిందు, డివిఆర్ఎన్.వల్లి, బి.శ్రీలక్ష్మి, జి.బేబీరాణి, పిఇఎస్.లక్ష్మి సుమ, శివ పాల్గొన్నారు.

అత్తానికి 46 అరటి పండ్లు

ప్రజాశక్తి - కడియం

మండలంలోని వేమగిరి నెంబర్-1 ప్రాథమిక పాఠశాలలో బడితోటలో భాగంగా అరటిమొక్కలను పెంచారు.అందులో అరటి గెలలు కోయగా వాటిలో ఒక్కో అత్తానికి 40 నుండి 46 అరటి పండ్లు కాశాయి. ప్రకృతి సాగులో భాగంగా దీన్ని పండిచామని హెచ్ఎం కె.జయరాజు తెలిపారు. అరటి గెలలు మరింత ముగ్గిన తరువాత పిల్లలకు అందిస్తామన్నారు.

సంపద తయారీ కేంద్రాన్ని పరిశీలిస్తున్న డిఎల్‌పిఒ నాగలత

సీతానగరంలో డిఎల్‌పిఒ పర్యటన

ప్రజాశక్తి - సీతానగరం

సీతానగరం గ్రామంలో డిఎల్‌పిఒ నాగలత గురువారం పర్యటించారు. పంచాయతీ పరిధిలోని చెత్త సంపద కేంద్రాలను పరిశీలించారు. పారిశుధ్య పనులపై పంచాయతీ కార్యదర్శితో సమీక్షించారు. ఇళ్ల నుంచి సేకరించిన చెత్తను సంపద కేంద్రాలకు తరలించాలన్నారు. ప్రతి రోజూ సమయ పాలన పాటించాలని సచివాలయ నిబ్బందిని ఆదేశించారు. గ్రామంలో చెత్తా చెదారం లేకుండా ప్రత్యే శ్రద్ధ తీసుకోవాలని ఆదేశించారు. ఇంటి, కొళాయి పన్నులను నూరుశాతం వసూలు చేయాలన్నారు. ఈ కార్యక్రమలో పంచాయతీ కార్యదర్శి ఎన్‌పివి.సత్యనారాయణ మూర్తి, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

సర్పంచ్ కుటుంబానికి 'తలారి' పరామర్శ

ప్రజాశక్తి - తాళ్లపూడి

పితృ వియోగంతో బాధపడుతున్న తాడిపూడి సర్పంచ్ నామా శ్రీనివాస్ కుటుంబాన్ని వైసిపి కొవ్వూరు నియోజకవర్గం ఇన్‌ఛార్జి, మాజీ ఎంఎల్ఎ తలారి వెంకట్రావు గురువారం పరామర్శించారు. కుటుంబ సభ్యులకు సానుభూతిని వ్యక్తం చేశారు. ఆయన వెంట ఎంపిపి జొన్నకూటి పోసిరాజు, యాళ్ల బాబూరావు, సర్పంచ్‌లు డాక్టర్ గండి రాంబాబు, కెపి రామారావు, వైసిపి నాయకులు ఉన్నారు.

శ్రీనివాస్ కుటుంబాన్ని పరామర్శిస్తున్న తలారి వెంకట్రావు

ప్రభుత్వ పాఠశాలలో ఎంపిడిఒ తనిఖీలు

ప్రజాశక్తి - పెద్దాపురం

జి.రాగంపేటలోని మండల పరిషత్ ప్రాథమిక, యుపి పాఠశాలలను గురువారం ఎంపిడిఒ శ్రీ.లలిత తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆమె పాఠశాలలకు ప్రతిరోజు హాజరవుతున్న విద్యార్థుల సంఖ్యను పరిశీలించారు. విద్యార్థులకు అందజేసే మధ్యాహ్న భోజనం నాణ్యతను పరిశీలించారు. భోజన నాణ్యతపై విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఆమె మాట్లాడుతూ ఈ రెండు పాఠశాలల్లో 80 శాతం పైగా విద్యార్థులు ప్రతిరోజూ పాఠశాలలకు హాజరవుతున్నారన్నారు. 90 శాతం పైగా విద్యార్థులు మధ్యాహ్న భోజనం చేస్తున్నారన్నారు.

లబ్ధిదారుల సర్వే నిర్వహించాలి

ప్రజాశక్తి-కాకినాడ

టిడ్కో ఫస్ట్ ఫేజ్‌లో గృహాలు పొందిన లబ్ధిదారుల సర్వే చేపట్టాలని నగరపాలక సంస్థ కార్యదర్శి శ్రీకాంత్ రెడ్డి సూచించారు. గహాలు పొందిన 1,152 మందిలో ఎంత మంది లబ్ధిదారులు ఆ గృహాల్లో నివసిస్తున్నారు అనే విషయంపై సమగ్ర సర్వే చేపట్టాలని ఆయన తెలిపారు. దీనిలో భాగంగా వార్డ్ వెల్ఫేర్ సెక్రటరీలు, డేటా ఎంట్రీ ఆపరేటర్లతో ఆయన గురువారం నగరపాలక సంస్థ కార్యాలయంలో సమావేశమయ్యారు. లబ్ధిదారుల బయోమెట్రిక్ సర్వే సమగ్రంగా ఎలా చేపట్టాలనే విషయంపై శిక్షణ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో టిపిఆర్ఒ శైలజ, యుపిఎ సెక్షన్ సూపరింటెండెంట్ సతీష్, ఇతర అధికారులు పాల్గొన్నారు.

మహారాజశ్రీ పశ్చిమ గోదావరి జిల్లా నర్సాపురం సివిల్ జడ్జి (సీనియర్ డివిజన్) వారి కోర్టులో

H.M.O.P. No. 149/2022

Between:
చక్రవూరి శ్రీ రామభద్ర దీక్షితులు ...పిటిషనర్/రెస్పాండెంట్
మరియు
చక్రవూరి వెంకట నాగ పద్మావతి ...రెస్పాండెంట్/పిటిషనర్

టు:
రెస్పాండెంట్: శ్రీమతి చక్రవూరి వెంకట నాగ పద్మావతి, భర్త: చక్రవూరి శ్రీ రామభద్ర దీక్షతులు, C/0 వీరవల్లిపాలెం, అయినవిల్లి మండలం, తూ॥గో॥జిల్లా.

పై నంబరు పిటిషన్ లో రెస్పాండెంటు అయిన మీకు కోర్టు ద్వారా ఎన్నిసార్లు సమన్లు పంపించినను మీరు అందుకొనక కాలయాపన చేయుచున్నారు. కావున ఇందుమూలముగా మీకు తెలియజేయునది ఏమనగా పై నంబరు పిటిషన్ లో మీ హాజరు నిమిత్తం **దీ. 30-01-2025 తేదీ** నాటికి వాయిదా అయి వున్నది. సదరు తేదీ నాడు మీరు స్వయంగా గాని, అడ్వకేట్ గారి ద్వారా గాని పై కోర్టు వారి ఎదుట **ఉదయం 10:30 ని॥లకు** హాజరై సంజాయిషీ తెలుపుకోవలెను. లేని యెడల మీ పరోక్షమున పిటిషన్ ను తీర్మానం చేయబడునని ఇందుమూలముగా మీకు తెలియజేయడమైనది.

(శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల మేరకు)

పోలిశెట్టి వెంకన్న నాయుడు
అడ్వకేట్
నరసాపురం
నరసాపురం
ది. 22-01-2025
సెల్: 6300358646

పోషకాహార కిట్ల అందజేత

ప్రజాశక్తి -రాజమహేంద్రవరం రూరల్

టిబి బాధితులకు పోషకాహార కిట్లను గురువారం పంపిణీ చేశారు. కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో ప్రధానమంత్రి టిబి విముక్తి భారత్ కార్యక్రమం స్ఫూర్తితో నిక్షయా మిత్రా హోదాలో కలెక్టర్ పి.ప్రశాంతి ఒక బాలికను దత్తత తీసుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ప్రశాంతి మాట్లాడుతూ జిల్లాలో క్షయను పారదోలేందుకు స్వచ్ఛందంగా "నిక్షయా మిత్ర" లుగా పేర్లు నమోదు చేసుకోవడం ద్వారా టిబి బాధితులకు ప్రభుత్వం అందించే పోషణ పథకానికి మీ వంతు చేయూతనివ్వడం సాధ్యం అవుతుందని తెలిపారు. ప్రధానమంత్రి ముక్తి భారత్ అభియాన్ కార్యక్రమంలో నిక్షయా మిత్రులుగా అందరూ భాగస్వాములవ్వాలన్నారు. టిబి నిర్మూలనకు మరింత మంది వ్యాపారవేత్తలు, అధికారులు , ప్రజలు ముందుకు రావాలని పిలుపు ఇచ్చారు. దత్తత తీసుకున్న వ్యక్తులు ఒక వ్యక్తి కోసం నెలకు రూ.700 చొప్పున ఆరు నెలల పాటు రూ.4200 ఆర్థిక సాయంతో పోషకాహారాన్ని కిట్ల రూపంలో అందిస్తామన్నారు. పోషక పదార్థాలతో పాటుగా వ్యాయామం చేయడం తప్పనిసరి అని కలెక్టరు తెలిపారు. జిల్లా క్షయ నివారణ అధికారి డాక్టర్ ఎస్.వసుంధర మాట్లాడుతూ రోగులకు పోషకాహార సహాయం వంటి ప్రత్యక్ష మద్దతును అందించడం కోసం ఆర్థిక సాయం అందించాలని కోరారు. ఆర్థిక సాయం అందించేవారు. బ్యాంకు ఖాతా నెంబరు 50100559027301,IFSC: HDFC0008068కు జమ చేయాలని కోరారు

IN THE COURT OF THE DEPUTY REGISTRAR OF CHITS/ ARBITRATOR, KAKINADA

A ACF NO : 113 of 2024

Between:
M/s Margadarsi Chit Fund Private Limited (Formerly known as Margadarsi Chit Fund Ltd), KAKINADA Branch, Represented by its Foreman /Branch Manager
...Disputant
AND
BOLLI SARASWATHI & OTHERS
....Opponents

OPP-1: BOLLU SARASWATHI, W/O. B.RAVI, HINDU, AGED 58 YEARS, R/O. D.NO: 1-253, CHEDIGA, INDRAPALEM, KAKINADA DIST.,

OPP-2: BOLLU RAVI, S/O. B.NARAYANAMURTHY, HINDU, AGED 62 YEARS, MULTI TASKING STAFF (RETIRED), HEAD POST OFFICE, KAKINADA., R/O. D.NO:1-253,CHEDIGA, INDRAPALEM, KAKINADA DIST.,

OPP-4: RACHAKONDA VEERA VENKATA NAGA KISHORE, S/O. R.NAGESWARA RAO, HINDU, AGED 44 YEARS, LAB TECHNICIAN, AREA HOSPITAL, AMALAPURAM, DR. BR.AMBEDKAR KONASEEMA DIST., R/O. D.NO: 1-3-44/3/4/20, VIDYUTH NAGAR, AMALAPURM, DR. BR.AMBEDKAR KONASEEMA DIST.,

పై నెంబరు డిస్ప్యూట్‌లో డిస్ప్యూటెంట్ కంపెనీ వారికి రావలసిన బాకీ **రూ. 9,745/-** కొరకు దావా దాఖలు చేసియున్నారు. సదరు దావాలో 1వ, 2వ మరియు 4వ అపోనెంట్స్ అయిన మీయొక్క హాజరు నిమిత్తం ది. 07-02-2025 తేదీకి వాయిదా అయి ఉన్నది. పై నెంబరు డిస్ప్యూట్లో మీకు ఆక్షేపణలు ఉన్న ఎడల ఆ రోజున అనగా **ది. 07-02-2025 ఉదయం గం॥ 11:00 ని॥లకు** డిప్యూటీ రిజిస్ట్రార్ ఆఫ్ చిట్స్, జిల్లా రిజిస్ట్రార్ ఆఫీస్, కాకినాడ వారి ఎదుట ప్రత్యక్షంగా గాని పరోక్షంగా గాని హాజరు కాగలరు. లేని ఎడల మీ పరోక్షమందు విచారించి తీర్మానించబడును.

BY ORDERED OF DEPUTY REGISTRAR OF CHITS, KAKINADA

IN THE COURT OF THE DEPUTY REGISTRAR OF CHITS/ ARBITRATOR, KAKINADA

A ACF NO : 100 of 2024

Between:
M/s Margadarsi Chit Fund Private Limited (Formerly known as Margadarsi Chit Fund Ltd) KAKINADA Branch, Represented by its Foreman / Branch Manager
...Disputant
AND
RAVULA MEHAR BABA & OTHERS
....Opponents

OPP-1: RAVULA MEHAR BABA, S/O. R.V.SURYA RAO, HINDU, AGED 46 YEARS, LIC AGENT, D.NO. 2-9-19, SAI NAGAR, RAMARAOPETA, PEDDAPURAM, KAKINADA DIST.,

OPP-4: ELUBANDI VEERABABU, S/O. E.V.RAMANA, HINDU, AGED 39 YEARS, PROP: M/S. SRI KARISHNA ENGINEERING WORKS, PEDDAPURAM, R/O. D.NO. 19-1-398, SUDHA COLONY, PEDDAPURAM, KAKINADA DIST.,

పై నెంబరు డిస్ప్యూట్‌లో డిస్ప్యూటెంట్ కంపెనీ వారికి రావలసిన బాకీ **రూ. 70,787/-** కొరకు దావా దాఖలు చేసియున్నారు. సదరు దావాలో 1వ మరియు 4వ అపోనెంట్స్ అయిన మీయొక్క హాజరు నిమిత్తం ది. 07-02-2025 తేదీకి వాయిదా అయి ఉన్నది. పై నెంబరు డిస్ప్యూట్లో మీకు ఆక్షేపణలు ఉన్న ఎడల ఆ రోజున అనగా **ది. 07-02-2025 ఉదయం గం॥ 11:00 ని॥లకు** డిప్యూటీ రిజిస్ట్రార్ ఆఫ్ చిట్స్, జిల్లా రిజిస్ట్రార్ ఆఫీస్, కాకినాడ వారి ఎదుట ప్రత్యక్షంగా గాని పరోక్షంగా గాని హాజరు కాగలరు. లేని ఎడల మీ పరోక్షమందు విచారించి తీర్మానించబడును.

BY ORDERED OF DEPUTY REGISTRAR OF CHITS, KAKINADA

మహారాజశ్రీ 6వ అదనపు జిల్లా జడ్జి, కాకినాడ వారి కోర్టులో

I.A. No. 194/2024
O.S. No. 21/2021

Between:
కర్రి వీర రాఘవేంద్రమ్మ & అదర్సు
-పిటీషనర్సు/ D3 to D6
మరియు
ముమ్మిడి దుర్గరాజు & అనదర్
-రెస్పాండెంట్సు/వాది

రెస్పాండెంటు-2/ 1వ ప్రతివాది:
జట్టి సత్యవతి, W/o. (లేటు) త్రిమూర్తులు, 48 సం॥లు, డో.నెం. 1-5-45, కొండయ్యపాలెం, కాకినాడ.

పై నెంబరు దావాలో I.A. No. 194/2024 లో పిటీషనర్సు మీకు కోర్టు ద్వారా ఎన్ని పర్యాయములు నోటీసు పంపినను మీరు ఉద్దేశ్యపూర్వకంగా తీసుకొనకుండా తప్పించుకొనుచున్నారు. శ్రీ కోర్టు వారి పత్రికా ప్రకటన ద్వారా మీకు పై దావాలో I.A. No. 194/2024 నోటీసులు అమలు జరుపుటకు ఆర్డరు యిచ్చినందున, పై నంబరు పిటీషను **ది. 05-2-2025వ తేదీన** వాయిదా ఉన్నందున మీరు స్వయంగా గాని, లేదా మీ న్యాయవాది ద్వారా గాని సదరు తేదీన **ఉదయం గం॥ 10.30 ని॥లకు** పై కోర్టు వారి ఎదుట హాజరై మీ ఆక్షేపణలు తెలియపరచుకొనని యెడల శ్రీ కోర్టు వారు మీ పరోక్షమున సదరు పిటీషను విచారించి అవసరమైన ఆదేశాలను జారీ చేయుదురని ఈ నోటీసు ద్వారా మీకు తెలియచేయడమైనది.

డి.ఎల్.నరసింహారావు
ఎస్(డి) ఉమాదేవి
అడ్వకేట్లు, కాకినాడ
సెల్: 98484 0332

మహారాజశ్రీ ప్రిన్సిపల్ జిల్లా జడ్జి వారి కోర్టు, రాజమహేంద్రవరం

I.A. No. 1492/2024 in
A.S.S.R. No. 7877/2024

Between:
Nune Chandravathi, W/o. Ramachandra Rao, Hindu, aged 58 years, Cultivation, R/o. D.No. 3-352, Spinning Mill Colony-2, Lalacheruvu, Rajanagaram Mandal, East Godavari District.
...Appellant/ Plaintiff
AND
Kodamanchili Siva Prasad and Others
...Respondents/ Defendants

3: Burri Lakshmi, W/o. late Nageswara Rao, Hindu, aged 85 years, R/o. C2, 3rd Floor, D.No. 18-11-7/8/45, Krishna Nagar, Rajamahendravaram, East Godavari District.

4: Burri Sukumari, D/o. late Nageswara Rao, Hindu, aged 50 years, R/o. C2, 3rd Floor, D.No. 18-11-7/8/45, Krishna Nagar, Rajamahendravaram, East Godavari District.

5: Burri Anasuya, D/o. late Nageswara Rao, Hindu, aged 50 years, R/o. C2, 3rd Floor, D.No. 18-11-7/8/45, Krishna Nagar, Rajamahendravaram, East Godavari District.

6: Burri Santhi, D/o. late Nageswara Rao, Hindu, aged 46 years, R/o. C2, 3rd Floor, D.No. 18-11-7/8/45, Krishna Nagar, Rajamahendravaram, East Godavari District.

7: Burri Syrya Kumari, W/o. late Satti Babu, Hindu, aged 55 years, R/o. C2, 3rd Floor, D.No. 18-11-7/8/45, Krishna Nagar, Rajamahendravaram, East Godavari District.
...3, 4, 5, 6, 7 Respondents/ Defendants

పై నెంబరు పిటిషన్‌లో 3, 4, 5, 6, 7 రెస్పాండెంట్లు/ డిఫెండెంట్లు అయిన మీకు కోర్టు ద్వారా ఎన్నిసార్లు సమన్సు/ నోటీసులు పంపినా మీరు వాటిని తీసుకోకుండా ఉద్దేశ్యపూర్వకంగా త్రిప్పి వేయుచున్నారు. కావున **ది. 31-01-2025 సం॥రం తేదీ ఉదయం 10.30 ని॥లకు** మీరు స్వయంగా గాని, లేదా ప్లీడరు ద్వారా గాని పై కోర్టు వారి ఎదుట హాజరు అయ్యి సదరు పై పిటిషన్‌లో మీ ఆక్షేపణలను తెలుపుకొనవలెను. లేని యెడల సదరు పిటిషన్‌ను మీకు పరోక్షముగా శ్రీ కోర్టు వారు తీర్మానించెదరు.

(శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల ప్రకారం)

రాజమండ్రి **దాసరి అమ్ములు**
22-01-2025 అడ్వకేట్, రాజమండ్రి